జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :240 పేజీలు 8 వెల : 5 శనివారం 17 మే 2025




## దేశంలోకి ఉగ్రవాదులు అడుగిడితే..
# అదే చివరి రోజు

ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గుణపాఠం చెప్పాం

విజయవాడ తిరంగా ర్యాలీలో సీఎం చంద్రబాబు

పాక్ తీరుతో భారత్ ప్రశాంతంగా ఉండలేకపోతోంది: పవన్

2వ



# మద్యం కుంభకోణంలో కీలక పరిణామం



విజయవాడ:రాష్ట్రంలో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్‌లు కొనసాగుతోన్నాయి. తాజాగా ఈ కేసులో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డితోపాటు- మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిని సిట్ అధికారులు శుక్రవారం అరెస్ట్ చేశారు. వీరిద్దరిని అరెస్ట్ చేసినట్లు సిట్ అధికారులు అధికారింగా ప్రకటించారు. వరుసగా మూడు రోజుల పాటు వీరిని సిట్ అధికారులు విచారించి... అనంతరం అరెస్ట్ చేశారు. మరోవైపు మందస్తు బెయిల్ కోసం వీరు సుప్రీంకోర్టును ఆశ్రయించి పిటిషన్ దాఖలు చేశారు. వీరి పిటిషను సుప్రీంకోర్టు డిస్మిస్ చేయడంతో.. వీరి అరెస్ట్ అనివార్యమైంది. ఈ క్రమంలో వైకాపా హయాం నాటి మద్యం కుంభకోణం కేసులో ఒకేసారి రెండు పెద్ద వికెట్లు- పడ్డాయి. సుదీర్ఘ విచారణ తర్వాత నాటి సీఎం కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్టు చేశారు. 3 రోజుల పాటు- ప్రశ్నించిన సిట్ బృందం మద్యం కేసులో వీరి పాత్రపై స్పష్టత తీసుకున్న తర్వాత ఇద్దరినీ అరెస్టు చేసినట్టు సాయంత్రం ప్రకటించింది. ఉదయం నుంచి 9గంటల పాటు- ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిని సిట్ విచారించింది.

# నేడు ప్రధానితో లోకేశ్ భేటీ





**మోడీ అపాయింట్‌మెంట్‌తో హైదరాబద్ చేరిక ఉదయం ఇక్కడి నుంచి ఢిల్లీకి వెళ్లనున్న మంత్రి**

అమరావతి: ఏపీ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హస్తిన పర్యటనకు సిద్ధం అయ్యారు.. శనివారం ఢిల్లీ వెళ్లనున్నారు. సాయంత్రం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశం కానున్నారు. గతంలో రెండు సందర్భాల్లో మంత్రి నారా లోకేష్ ను ఢిల్లీకి రమ్మని ఆహ్వానించారు ప్రధాని మోడీ.. దీంతో, ప్రధాని మోడీ అపాయింట్‌మెంట్ అడిగారట లోకేష్.. ఇక, ప్రధాని మోడీ అపాయింట్‌మెంట్ ఖరారు కావడంతో.. హస్తినబాట పట్టనున్నారు.. సాయంత్రం కలవాలని ఢిల్లీ నుంచి పిలుపు రావడంతో.. రేపు ప్రధాని మోడీతో నారా లోకేష్ సమావేశం అవుతున్నారు.. అనంతపురం జిల్లా పర్యటన ముగించుకున్న మంత్రి నారా లోకేష్.. ప్రధాని నరేంద్ర మోడీతో అపాయింట్‌మెంట్ కన్ఫర్మ్ కావడంతో హుటా హుటిన హైదరాబాద్ బయల్దేరారు.. ఉదయం హైదరాబాద్ నుంచి ఢిల్లీకి ప్రత్యేక విమానంలో బయల్దేరి వెళ్లనున్నారు.. ఇక, రేపు సాయంత్రం ప్రధాని మోడీతో సమావేశం కాబోతున్నారు మంత్రి నారా లోకేష్.. కాగా, ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీ-డీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలో ఉండగా.. కేంద్రంలోనూ ఎన్డీఏ సర్కార్‌లోనూ టీ-డీపీ కీలకంగా ఉంది..

ఈ మధ్యే అమరావతి రీలాంచ్ కోసం ఏపీలో పర్యటించిన ప్రధాని మోడీ.. ఇప్పుడు మంత్రి నారా లోకేష్‌తో ఏ అంశాలపై చర్చించనున్నారు అనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు, కడపలో జరగనున్న మహానాడులో పార్టీలోనూ నారా లోకేష్‌కు మరింత కీలక బాధ్యతలు కట్టబెడతారనే చర్చ సాగుతోన్న వేళ.. ఈ భేటీ-కి మరింత ప్రాధాన్యత ఏర్పడింది.



